31వ వసంతంలోకి
# చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
గురువారం 26 మార్చి 2026 పేజీలు : 8

# టెండరింగ్‌లో కుమ్మక్కు..!

## మూడోసారి రద్దయిన వేలం



**చురకలు ప్రతినిధి, జగిత్యాల మార్చి 25 :** జగిత్యాల జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు అంజన్న ఆలయంలో టెండ'రింగ్' ప్రక్రియ వివాదాస్పదంగా మారింది. టెండరు దారులు కుమ్మక్కై వరుసగా మూడోసారి వేలంపాటను బహిష్కరించడంతో అధికారులు టెండర్లను వాయిదా వేశారు. ఆలయంలో కొబ్బరి కాయలు, కూల్ డ్రింక్స్, ఆట వస్తువులు, హోటల్ తదితర 14 రకాల షాపుల నిర్వహణకు ఫిబ్రవరి 18న టెండర్లు నిర్వహించగా, అప్పుడే వ్యాపారులు నిబంధనల మార్పు డిమాండ్ చేస్తూ పాల్గొనలేదు. జీఎస్టీ రద్దు చేయాలని, టెండర్ గడువు రెండు సంవత్సరాలకు పెంచాలని అప్పటి ఈఓ శ్రీకాంత్‌రావుకు వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఈఓ శ్రీకాంత్ రావు బదిలీ పై వెళ్ళిపోయారు. అనంతరం బాధ్యతలు చేపట్టిన రమాదేవి ఆధ్వర్యంలో ఈనెల 18న మరో సారి టెండర్లు నిర్వహించారు. అయినా కూడా కాంట్రాక్టర్లు ఎవరు టెండర్లలో పాల్గొనలేదు. దీంతో టెండర్ ప్రక్రియను కరీంనగర్ లోని అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయానికి -2లో



# విధిలేని పరిస్థితిలో వీడుతున్నా







- ఇంకా ఎంతకాలం ఈ అవమానాలు.. మానసిక క్షోభ భరించాలి
- సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ తీవ్రస్థాయిలో ఆరోపణలు
- వేం నరేందర్ రెడ్డి, పోచారం శ్రీనివాస్ రెడ్డిలు ఎవరు..?
- సీఎం దగ్గర అణిగి ఉండే వారికే పెద్దపీట వేస్తారా..?
- తనకు పోరాటం చేయడం కొత్తకాదు
- పార్టీ కార్యకర్తలకు అండగా నిలువాల్సిన బాధ్యత పార్టీపై లేదా...?
- ప్రభుత్వం నడిపించడానికి మెజార్టీ ఉండగా ఫిరాయింపులను ఎందుకు ప్రోత్సహిస్తున్నారు...?
- మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి
- కాంగ్రెస్ పార్టీకి జీవన్ రెడ్డి రాజీనామా



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 25 :** విధి లేని పరిస్థితుల్లో తాను కాంగ్రెస్ పార్టీని వీడుతున్నానని, ఈ అవమానాలు, మానసిక క్షోభ భరించలేకే పార్టీకి రాజీనామా చేస్తున్నానని, సీఎం రేవంత్ రెడ్డి దగ్గర అణిగి ఉండే వారికే పెద్దపీట వేస్తున్నారని, నిజమైన కాంగ్రెస్ కార్యకర్త లను పట్టించుకోనప్పుడు పార్టీలో కొనసా గడం ఎందుకని, మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. బుధవారం -2లో

### ఇందిరమ్మ ఇండ్లను

# నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలి



**జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**



**చురకలు విలేకరి, వెల్గటూర్/ఎండపల్లి, మార్చి 25:** ఇందిరమ్మ ఇండ్లను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఆదేశించారు. జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని మరియు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికల పనులను ప్రత్యక్షంగా పరిశీలించడానికి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ బుధవారం ఎండపల్లి, వెల్గటూర్ మండలాల్లో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి మరియు నిర్మాణ పనులను -2లో

### వెల్గటూర్ ఉమ్మడి మండలంలో

# పలు అభివృద్ధి పనులను పరిశీలించిన కలెక్టర్





**జగిత్యాల కలెక్టర్ బి.సత్యప్రసాద్**

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 25 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ ఉమ్మడి మండలం సంకెనపల్లి, పాతగూడూర్, వెల్గటూర్ గ్రామాల్లో బుధవారం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. సంకెనపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లనిర్మాణ పనులతోపాటు, గ్రామపంచాయితీ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. పాతగూడూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి మౌళిక వసతులను పరిశీలించారు. విద్యాబోధన, ఇబ్బందుల గురించి విద్యార్థులను ఆరా తీశారు. గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణ పనులను పర్యవేక్షించారు. అనంతరం మండల కేంద్రం వెల్గటూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 99 రోజుల ప్రజాపాలన,ప్రగతి -2లో

# టెండరింగ్‌లో కుమ్మక్కు..!

**మొదటి పేజీ తరువాయి...**మార్చారు. ఈవో రమాదేవి కూడా బదిలీ కావడంతో కొత్తగా వచ్చిన ఈవో అంజన రెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు టెండర్లు జరగాల్సి ఉంది. కానీ కాంట్రాక్టర్లు కూడా ఎవరు టెండర్లు దాఖలు చేయకపోవడంతో మరోసారి వాయిదా పడ్డాయి. వ్యాపారులు కుమ్మక్కై మూడు సార్లు కూడా పాల్గొనకపోవడం వల్ల ఆలయ ఆదాయానికి గండిపడే పరిస్థితి నెలకొంది. స్థానికంగా ఉన్న కొందరు నాయకులు కొత్త వారికి అవకాశం ఇవ్వకుండా బెదిరింపులకు గురి చేస్తున్నారని ధరలు తగ్గేవరకు రెండు సంవత్సరాల గడువు పెంచే వరకు టెండర్లను కొనసాగించే ప్రసక్తేలేదని భయభ్రాంతులకు గురిచేస్తున్నట్లుగా సమాచారం. ప్రతి ఏడాది ఈ షాపుల ద్వారా సుమారు రూ.3.5 కోట్ల ఆదాయం వస్తుండగా, ప్రస్తుత పరిస్థితులు కొనసాగితే ఆదాయంపై ప్రభావం పడే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించి, అంజన్న ఆలయ ఆదాయాన్ని కాపాడాలని భక్తులు కోరుతున్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలి

**మొదటి పేజీ తరువాయి...**పరిశీలించారు. ఎండపల్లి మండలం పాత గూడూరు గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలను సందర్శించి, పాఠశాల పరిస్థితులు, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను సమీక్షించారు. అనంతరం నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పనులను పరిశీలించి, పనులను నాణ్యతగా, వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వెల్గటూర్ మండలం సంకెనపల్లి గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. అదేవిధంగా గ్రామ పంచాయతీ భవన నిర్మాణాన్ని కూడా సందర్శించి, పనులు సమయానికి పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం వెల్గటూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి, రోగులకు అందుతున్న వైద్య సేవలు, సౌకర్యాలపై ఆరా తీశారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ పథకాల అమలు విషయంలో ఎలాంటి అలసత్వం సహించబోదని, ప్రతి పనిని నాణ్యతతో పూర్తి చేసి ప్రజలకు ఉపయోగపడేలా చూడాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమాల్లో డిఈవో కె. రాము, డిఎం హెచ్వి కె. సుజాత, డీపీవో మదన్ మోహన్, హౌసింగ్ శాఖ డిఈ ప్రసాద్, పిఆర్ ఈఈ లక్ష్మణ్ రావు, తహసీల్దార్ లు, ఎంపిడివోలు తదితరులు పాల్గొన్నారు.

## వెల్గటూర్ ఉమ్మడి మండలంలో...

**మొదటి పేజీ తరువాయి...**ప్రణాళిక లో భాగంగా నిర్వహించిన ప్రత్యేక వైద్య శిభి రాన్ని సందర్శించి పర్యవేక్షించారు. రోగులకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు చేపట్టాలని వైద్యులకు కలెక్టర్ సూచించారు. ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని 99 రోజులపాటు విజయవంతంగా నిర్వహించి గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషిచేయాలని, ఈ కార్యక్రమం పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలుంటాయని హెచ్చరించా రు.అభివృద్ధి పనుల్లో జాప్యం లేకుండా పారదర్శకత పాటించి ప్రజలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధికారుల కు దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు, మండల అధికారులు పాల్గొన్నారు.

## మెట్ పల్లి బస్టాండ్ వద్ద ఆలయ నిర్మాణం చేపట్టాలి

**చురకలు విలేకరి, మెట్ పల్లి, మార్చి 25 :** మెట్ పల్లి పట్టణంలోని స్థానిక బస్టాండ్ ఇన్ గేట్ వద్ద ఆంజనేయస్వామి ఆలయాన్ని పునర్నిర్మించాలని కోరుతూ బుధవారం భారీ ఎత్తున భక్తులు, హనుమాన్ స్వాములు నిరసన చేపట్టారు. ఆలయ నిర్మాణ సాధనే లక్ష్యంగా బస్టాండ్ ప్రాంగణంలో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. గత కొంతకాలంగా పెండింగ్లో ఉన్న ఆలయ నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ హనుమాన్ మాలధారులు, పట్టణ భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. నినాదాలతో కాకుండా, భక్తిపూర్వకంగా హనుమాన్ చాలీసా పారాయణం చేస్తూ అధికారుల దృష్టిని ఆకర్షించే ప్రయత్నం చేశారు. బస్టాండ్ ప్రాంతంలో ఎంతో కాలంగా ఉన్న స్వామివారి ఉనికిని గౌరవిస్తూ, అక్కడ పటిష్టమైన ఆలయాన్ని నిర్మించాలని, ఇందుకు ఆర్టీసీ అధికారులు స్థానిక యంత్రాంగం సహకరించాలని వారు కోరారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ.. మెట్పల్లి బస్టాండ్ వద్ద ఆలయ నిర్మాణం తమ మనోభావాలతో కూడుకున్న అంశమని, ప్రభుత్వం స్పందించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు, యువకులు వివిధ హిందూ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి








**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట, మార్చి 25 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద అందిస్తున్న ఐదు లక్షల ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో హౌసింగ్ మోడల్ హౌస్ ను కలెక్టర్ గరిమ అగ్రవాల్, అధికారులతో కలిసి బుధవారం ప్రారంభించారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల కింద ఎంపిక చేసిన పైలెట్ గ్రామం ఎల్లారెడ్డిపేట మండలం గుండారానికి చెందిన సిద్ధాల అఖిల, కంకణాల శ్రీలత, ఇందిరాల మమత, లకావత్ సునీత ఇందిరమ్మ ఇండ్లను కలెక్టర్ గరిమ అగ్ర వాల్, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజక వర్గం ఇన్చార్జి కేకే మహేందర్రెడ్డి అధికారులు, ప్రజాప్రతి నిధులతో కలిసి పండుగ వాతావరణంలో ప్రారంభిం చారు. గృహ ప్రవేశం చేసి, లబ్ధిదారుకు శుభాకాంక్షలు తెలియజే శారు.

**ఫిల్లర్ రూఫింగ్ తో ఖర్చు ఆదా....**

ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మార్చి 6 నుంచి జూన్ 12 వ తేదీ వరకు వివిధ శాఖలకు సంబంధించిన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. 10 శాఖల ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని వెల్లడించారు. హౌసింగ్ శాఖ ఆద్వర్యంలో నిర్మించిన మోడల్ హౌస్ లో ఉష్ణోగ్రత కొన్ని డిగ్రీలు తగ్గించేందుకు, స్లాబ్ నిర్మాణ ఖర్చు తగ్గించేందుకు ఫిల్లర్ రూఫింగ్ విధానంలో పూర్తి చేయడాన్ని చూసి అభినందించారు.రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి నాలుగు విడతల్లో రూ. ఐదు లక్షల ఆర్థిక సహాయం ప్రభుత్వం మంజూరు చేస్తుందని వెల్లడించారు. ప్రభుత్వం సూచించిన ధరలోనే ఇండ్లను నిర్మించు కునేలా అవగాహన కల్పించాలని, లబ్ధిదారులకు అన్ని రకాల సామగ్రి, పనివారు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఇప్పటిదాకా 777 ఇందిరమ్మ ఇండ్లు పూర్తి అయ్యాయని కలెక్టర్ గరిమ అగ్రవాల్ వెల్లడించారు. వివిధ దశల్లో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సబేరా బేగం, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు, డీఈ సాజిద్, మండల ప్రత్యేక అధికారి అఫ్జల్ బేగం తహసీల్దార్ సుజాత, ఎంపీడీఓ సత్తయ్య, ఎంపీఓ రాజుఏ ఏం సి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య మండల కాం గ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి ఎల్లారెడ్డిపేట సర్పంచ్ ఎలగందుల నరసింహులు గుండారం గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లు గారి నర్సా గౌడ్ షేక్ గౌస్ బాయి ప్రజా ప్రతినిధులు నాయకులు వంగ గిరిధర్ రెడ్డి బండారి బాల్రెడ్డి రాములు సూడిది రాజేందర్ శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాస్ సత్యం గుర్రాల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విధిలేని పరిస్థితిలో....

**మొదటి పేజీ తరువాయి...** బుధవారం కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, ఏఐసిసి సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా జగిత్యాల పట్టణంలోని ఇందిరా భవన్ నుండి అభిమానులు, కార్యకర్తలు, నాయకులతో కలసి స్థానిక జంబి హనుమాన్ ఆలయం వరకు కాలినడక వెళ్ళి పూజలు చేసి, స్థానిక బండారి గార్డెన్ వరకు వాహనంలో తరలి వెళ్లారు. అనంతరం సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాలుగు దశాబ్దాల అనుబంధం వదులుకోవలని ఎవరు కోరుకోరని, విధి లేని పరిస్థితి లో నిర్ణ యం తీసుకున్నానన్నారు. తాను ఈ స్థా యికి రావడానికి మిత్రులు, అభిమాను లు, నాయకులు కార్యకర్తలు తోడ్పడ్డాం ని, 1984 లో కాంగ్రెసు పార్టీ చేరానని, నాటి నుండి నేటి వరకు క్రమశిక్షణ గల కార్యకర్తగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేశానన్నారు. ఎన్నికల్లో గెలవడం, ఓడటం సహజమని, ఉమ్మడి రాష్ట్రంలో జగిత్యాల ఐక్యతకు చిహ్నమని, స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చే ఎందుకు ఎవరు ముందుకు రాని పరిస్థితిలో సైతం స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం కాంగ్రెస్ పార్టీ ఐక్యత కు నిదర్శనమన్నారు. 1996 శాసన సభ ఉప ఎన్నికల్లో 1 లక్ష ఓట్లు పోలైతే 54 వేల మెజార్టీ తో గెలుపొందా నని గుర్తు చేశారు. ఉప ఎన్నికల్లో 73 శాతం ఓట్లతో గెలుపొందిన చరిత్ర దేశంలో ఏ రాష్ట్రంలో లేదని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కేసిఆర్ పై 2006, 2008 పార్లమెంట్ ఉప ఎన్నికల్లో అధిష్ఠానం ఆదేశాల మేరకు పోటీ చేశానని, 2014 ఎన్నికల్లో రాష్ట్రంలో టీఆర్ఎస్ గెలుపొందితే ఉత్తర తెలంగాణ జలాల్లో ఏకైక శాసన సభ్యుడిగా ఎన్నికయ్యానని గుర్తు చేశారు. ప్రజల పక్షాన ప్రజల గొంతుకగా వినిపించానని, 2018 లో ఎమ్మెల్యేగా ఓడినా 2019 ఉమ్మడి నాలుగు జిల్లాల్లో మొదటి ప్రాధాన్యత ఓటుతో ప్రశ్నించే గొంతుకగా ఎమ్మెల్సీగా గెలుపొందానని, శాసన మండలి లో ఏకైక సభ్యుడిగా ఒంటరి పోరాటం చేశానన్నారు. కాంగ్రెస్ పార్టీకి 65 స్థానాలు, ఒకటి సీపీఐ, 7 గురు ఎంఐఎం మద్దతు ఉండగా.. మెజారిటీ ఉండి కూడా బీ ఆర్ ఎస్ పార్టీ పది స్థానాల్లో ఫిరాయింపులు ప్రోత్సహించార న్నారు. దశాబ్ద కాలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పై దౌర్జన్యం చేసిన వారిని మళ్ళీ పార్టీలో స్థానం కల్పించడం ఏమిటని ప్రశ్నించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల హక్కులను దోచుకున్నా రనిని, విధి లేని పరిస్థితిలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను చేర్చుకున్నామని నాయకులు చెబుతున్నారని, మీ హక్కుల కు భంగం కలుగనివ్వమని కేసి. వేణు గోపాల్, మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చారని, అయినా తనకు ఇచ్చిన హామీని వారు నిలబెట్టులేకపోయారన్నారు. జగిత్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ గా మారు గంగారెడ్డి, రాయికల్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా మహిపాల్ రెడ్డి నియామ కంలో అందరూ ఏకాభిప్రాయంతో తెలిపారని, సీఎం రేవంత్ రెడ్డిని కలసి మార్కెట్ కమిటీ చైర్మన్ ల ప్రతిపాదనలు అందజేయగా, వేం నరేందర్ రెడ్డికి జాబితాను అప్పగించగా, ఏమైందని తాను అడిగితే నాది ఏముందీ నాది పోస్ట్ మాన్ ఉద్యోగం సీఎం ఏది చెప్తే ఆది చేస్తానన్నారని గుర్తు చేశారు. సీఎం అమెరికా పర్యటన నుండి తిరిగి వచ్చిన తర్వాత మార్కెట్ కమిటీ చైర్మన్ పోస్టుల కోసం రెండో ప్రతిపాదన చేశారని, దశా బ్దాల తరబడి నాకు అండగా నిలిచిన నాయకుడు అతి కిరాతకంగా హత్యకు గురైతే తాను స్పందించలా వద్దా, ఓ కాంగ్రెస్ కార్యకర్త అతి దారుణంగా నడి బజారులో చంపబడితే కనీసం సీఎం రేవంత్ రెడ్డి ఏం జరిగిందని కూడా అడుగలేదని, తన స్థాయి ముఖ్యమంత్రి ఓదార్పు కోరునుకే స్థాయి కాదా అని నిలదీశారు. కార్యకర్తల శ్రమతో ముఖ్య మంత్రిగా అవకాశం వచ్చిందని, కనీసం కార్యకర్తకు అండగా నిలువాల వద్దా అని, ఈ బాధ జీర్ణించుకోలేక ఏఐసీసీ కి లేఖ రాశానని, చనిపోయిన కార్యకర్త కుటుంబానికి అండగా నిలువలసిన నైతిక బాధ్యత లేదా అని ప్రశ్నించారు. మార్కెట్ కమిటీ ప్రతిపాదన నిలుప కుండా నియామకం చేపడితే బతికి ఉండేవారేమోనని, గంగారెడ్డి మరణంలో తన బాధ్యత ఉందని భావిస్తున్నానని ఉద్వేగానికి లోనయ్యారు. రెండేళ్లు గడుస్తుందని, మార్కెట్ కమిటీ నియా మకం అయితే ఒక టర్మ్ పూర్తి అయ్యే దని, తన కార్యకర్తల హక్కులను కాపాడు కులేకపోతున్నా, అధిష్టానం సంయ మనం పాటించాలని కోరితే తాను సం యమనం పాటించానన్నారు. ముఖ్య మంత్రి స్వయంగా అడ్లూరి లక్ష్మణ్ సాక్షిగా ఉత్తర్వులు జారీ చేయమని చెప్పి న తర్వాత కూడా అమలు చేయకపోతే ఎలా ప్రశ్నించారు. కార్యకర్తలు బలి అవుతుంటే వారికి అండగా నిలవకపోతే పార్టీ లో ఏవిధంగా కొనసాగాలన్నారు. దేవాలయాల కమిటీలో, ప్రభుత్వ న్యాయ వాదుల నియామకంలో కూడా తమకు కనీసం సంచారం లేదని, బీఆర్ ఎస్ పాలనలో అరాచకం చేసిన పోలీస్ యం త్రాంగం మళ్ళీ తీసుకువచ్చారన్నారు.

# గ్యాస్ కొరతతో సామాన్యులకు సవాలక్ష సవాళ్లు

### -కోరుట్లలో గ్యాస్ వినియోగదారుల ఆవేదన

**చురకలు ప్రతినిధి కోరుట్ల మార్చి 25 :** కోరుట్ల పట్టణంలో వంట గ్యాస్ సరఫరాలో ఏర్పడిన కొరత కారణంగా సాధారణ వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు సకాలంలో గ్యాస్ సిలిండర్లు అందక రోజువారీ వంట అవసరాలు కూడా నిలిచిపోయే పరిస్థితి ఏర్పడిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గ్యాస్ సరఫరా చేయాలని జిల్లా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు



ఇచ్చినప్పటికీ స్థానికంగా సమస్యలు కొనసాగుతున్నాయని వినియోగదారులు చెబుతున్నారు ముఖ్యంగా కోరుట్ల ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ వద్ద సరఫరాలో ఆలస్యం జరుగుతోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి గ్యాస్ కొరత ఉందని చెబుతూ డిస్ట్రిబ్యూటర్లు సకాలంలో సిలిండర్లు ఇవ్వడం లేదని ఇతర ప్రాంతాల్లో ఇలాంటి సమస్యలు లేకపోయినా కోరుట్లలో మాత్రమే ఈ పరిస్థితి ఎందుకు ఉందో అర్థం కావడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు అలాగే గృహ వినియోగానికి ఉద్దేశించిన సిలిండర్లను కొంతమంది వ్యాపారస్తుల కు వాణిజ్య అవసరాలకు మళ్లిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.ఈ పరిస్థితి సాధారణ వినియోగదారుల హక్కులను కాలరాయడమేనని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి గ్యాస్ కొరతపై సమగ్ర విచారణ జరిపి అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు అదేవిధంగా గ్యాస్ సరఫరా వ్యవస్థను సక్రమంగా నిర్వహించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని వినియోగదారులు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నారు.

# వెల్గటూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరం

### -సందర్శించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 25 :** జగిత్యాల జిల్లా మండల కేంద్రం వెల్గటూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన, ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం నిర్వహించిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సందర్శించి పర్యవేక్షించారు.ఈ వైద్యశిభిరం ద్వారా రోగులకు పరీక్షలతో పాటు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని వైద్యులకు సూచించారు.ప్రత్యేక వైద్యుల చే నిర్వహిస్తు న్న వైద్య శిబిరంలో



వైద్యుల సేవలను పరిశీలించారు. గ్రామీణప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ బాధ్యతతో పనిచేయా లని సూచించారు. గైనకాలజీ విభాగానికి డా. భారతి రాణి, పీడియాట్రిక్స్‌కు డా. పూర్ణచందర్, ఆర్థోపెడిక్స్ కు డా. భరత్, నేత్ర వైద్యానికి డా. సుజాత, దంత వైద్యానికి డా. లావణ్య, జనరల్ మెడిసిన్ డా. ఇంతియాజ్ అలీ రోగులను పరీక్షించి చికిత్సలు అందించారు. డా. తేజశ్రీ ఆధ్వర్యం లో ఈ శిబిరం నిర్వహించగా, స్థానిక ప్రజలు భారీగా తరలివచ్చి వైద్య సేవలను వినియోగించుకున్నారు. రోగులకు అవసరమైన మందులు పంపిణీ చేయడం తో పాటు,ఆరోగ్యంపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సుజాత, ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి శ్రీనివాస్,మండల పార్టీ అధ్యక్షుడు శైలేందర్ రెడ్డి, సర్పంచ్ బండమీది కవిత ఏఎంసీ వైస్ చైర్మన్ తిరుపతి, ఉపసర్పంచ్ గంద్ర ప్రతాప్ రావు స్థానిక నాయకులు, వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సీతా రామాంజనేయ ఆలయంలో బ్రహ్మోత్సవాలు

**రామ కిష్టయ్య సంగన భట్ల...**

అవిభక్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ, స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖల అమాత్యులు దివంగత జువ్వాడి రత్నాకర్ రావు స్వగ్రామమైన ధర్మపురి మండలంలోని తిమ్మాపూర్లో నూతన నిర్మిత శ్రీసీతా రామాంజనేయ ఆలయంలో వార్షిక తిరు కళ్యాణ బ్రహ్మోత్సవ వేడుకలను వైభవోపేతంగా, ఘనంగా నిర్వహించ నున్నారు. దివంగత రాష్ట్ర మంత్రి రత్నాకర్ రావు కు చెందిన 10 గుంటల స్థలాన్ని దానం చేయగా, సదరు స్థలంలో, గ్రామ ప్రజల భాగస్వామ్యంతో, 20శాతం క్రింద 6.20 లక్షల విరాళాలను చెల్లింపజేసి, దేవాదాయ శాఖ సర్వ శ్రేయో నిధి ద్వారా 16.50లక్షల రూపాయల మంజూరీ, 5 లక్షలు వేములవాడ దేవస్థాన నిధులకు తోడు 10 లక్షల వ్యయంతో ముఖద్వారం, అర్చిగేటు , ప్రహారీ గోడ ఆది పనులను, మాజీ మంత్రి కుమారులు నర్సింగరావు, కృష్ణారావుల చేయూతతో 37 వేలు విగ్రహాలకు, 1లక్ష రూపాయలు



గ్రానైటు, పాలరాతి పరిచే పనులను పూర్తి చేసి, సంబందిత నూతన ఆలయాన్ని ధర్మపురి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానానికి అనుబంధంగా చేశారు. అనంతరం దేవాలయ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాలను 2009 సంవత్సరం మార్చి 12 నుండి 15 వరకూ ప్రముఖ యాజ్ఞికులు శ్రీమాన్ నంబి వేణుగోలాచార్య ఆధ్వర్యంలో, వేద పండితులచే నిర్వహింపగా, జువ్వాడి రత్నాకర్ రావు దంపతులచే కార్యక్రమం నిర్వహించ బడగా, పరమహంస పరి వ్రాజకాచార్య శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ జ్వామి కార్యక్రమాలను పర్యవేక్షించారు. కాగా ఏటా వార్షిక బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహిస్తు న్నారు.ఈ సంవత్సరం బ్రహ్మోత్సవాల సందర్భంగా మార్చి 26వ తేదీ సాయంత్రం 4గంటలకు కలశ స్థాపన, విశ్వక్సేన పూజ, వాసుదేవ పుణ్యాహ వాచనం, రుద్విగ్వరణం రక్షా బంధనం, మృత్సం గ్రహణం, అంకురారోపణం, అగ్ని ప్రతిష్ఠ, భజన సంకీర్తనలు కార్యక్రమా లను నిర్వహించనున్నారు. 27వ తేదీ శుక్ర వారం ఉదయం 9గంటలకు ధ్వజారోహణం, నిత్య హవనం, బలి ప్రదానం, మధ్యాహ్నం 12 గంటలకు శ్రీసీతారామ చంద్రుల తిరు కల్యాణోత్సవం, స్థాలీపాకం, బలి ప్రదానం, అన్నదానం, సాయంత్రం 5గంటలకు గ్రామోత్సవ ఊరేగింపు సేవ, రాత్రి 9గంటలకు భజనలు, 27వ తేదీ శని వారం ఉదయం 9గంటలకు పూర్ణాహుతి, బలి ప్రదానం, నిత్య హవనం నాగవెల్లి, పుష్పయాగం, ఆశీర్వచనం, రుత్విక్ సన్మానం కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ధర్మపురి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ఏసీ, ఇఓ సంకటాల శ్రీనివాస్ వివరించారు. దేవస్థానం సూపరింటెండెంట్ కిరణ్ , అర్చకులు, సిబ్బంది కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు.రత్నాకర్ రావు కుటుంబ సభ్యులు కార్యక్రమాలలో భాగస్వాములు కానున్నారు. 500 రూపాయలు చెల్లించి, కళ్యాణోత్సవంలో పాల్గొనే భక్తులకు స్వామి శేష వస్త్రాలు, ప్రసాదాలు అందజేయడం జరుగుతుందని ఈఓ శ్రీనివాస్ తెలిపారు.

## కరాటే మాస్టర్ శ్రీనివాస్‌కి ఎక్సలెన్స్ అచీవ్‌మెంట్ ఇన్ స్పోర్ట్స్ నేషనల్ అవార్డు



**చురకలు విలేఖరి,జగిత్యాల మార్చి,25 :** పంజాబ్ రాష్ట్రం లోని అమృత్ సర్ లో యూత్ ఱ స్పోర్ట్స్ డెవలప్మెంట్ అసోసియేషన్ ఇండియా ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వివిధ రంగాల్లో సేవలందించిన వారికి నిర్వహించే ఎక్సలెన్స్ అచీవ్ మెంట్ అవార్డు కార్యక్రమంలో 2025 -26 స్పోర్ట్స్ అచీవ్ మెంట్ విభాగంలో కరాటేలో తెలంగాణ రాష్ట్రం లోని జగిత్యాల జిల్లా లో ఎంతో మంది విద్యార్థులను జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయి మరియు జాతీయ స్థాయి పోటీల్లో పథకాలు సాధించే విధంగా శిక్షణ ఇవ్వటమే కాకుండా రిఫరీ మరియు జడ్జి గా సేవలందిస్తున్న మద్రిపెల్లి శ్రీనివాస్ ని గుర్తించి ఎక్సలెన్స్ అచీవ్ మెంట్ ఇన్ స్పోర్ట్స్ నేషనల్ అవార్డు కి ఎంపిక చేయటం జరిగిందని అవార్డు కమిటీ కన్వీనర్ మరియు యూత్ & స్పోర్ట్స్ డెవలప్మెంట్ అసోసియేషన్ ఇండియా అధ్యక్షులు అభిలాష్ కుమార్ తెలిపారు.ఈ అవార్డుని ఈ నెల29వ తేదీన పంజాబ్ రాష్ట్రంలోని అమృత్ సర్‌లో జరిగే కార్యక్రమంలో అందజేయనున్నట్లు వివరించారు.

## డబ్బా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గురుకుల సీట్లు

### -సర్పంచ్ ఉపసర్పంచ్ చేత సన్మానం




**చురకలు ప్రతినిధి కోరుట్ల మార్చి 25 :** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజక వర్గం పరిధిలోని మెట్టుపల్లి రెవిన్యూ డివిజన్ ఇబ్రహీంపట్నం మండలం డబ్బా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు గురుకుల ప్రవేశాలలో ప్రతిభ కనబరిచి మూడు సీట్లు సాధించారు గొర్రె రూపేక్ష వేముల రిషిత్ మునుగూరి సాకేత్ ఈ విజయాన్ని సాధించారు.ఈ సందర్భంగా బుధవారం డబ్బా గ్రామ సర్పంచ్ పుప్పాల లక్ష్మి-మహేష్ ఉపసర్పంచ్ రాపెల్లి మహేష్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తనుగుల రమేష్ ఆధ్వర్యంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు వారికి డిక్షనరీలు అందజేశారు ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు బైండ్ల విశాల్ కనుక నాగరాజు ముద్దం నరేష్ గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు మండలజు అశోక్ అల్లకట్టు సత్యనారాయణ చిలుముల రాజేష్ ఆడెపు నరేష్ అల్లాడి హరి ప్రసాద్ బొల్లు శంకర్ జ్యోతి అలాగే తల్లిదండ్రులు సురేష్ శ్రావ్య రాజేశ్వర్ వేముల మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఐని అభినందించిన జిల్లా ఎస్పీ



**చురకలు ప్రతినిధి, జగిత్యాల,మార్చి 25 :** జమ్మూ కాశ్మీర్ పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆల్ ఇండియా పోలీస్ స్పోర్ట్స్ (ఖో ఖో) పోటీలలో తెలంగాణ రాష్ట్ర పోలీస్ తరఫున జగిత్యాల జిల్లా నుండి పాల్గొన్న రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ రమేష్ విశేష ప్రతిభ కనబరిచి కాంస్య పతకం సాధించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆర్ఎస్ఐ రమేష్ను బుధవారం అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. దేశవ్యాప్తంగా నిర్వహించిన ఈ ప్రతిష్టాత్మక క్రీడా పోటీలలో తెలంగాణ పోలీస్ తరుపున పాల్గొని విజయాన్ని సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇంకా జాతీయ స్థాయిలో జరిగే క్రీడా పోటీలలో పాల్గొని మరిన్ని విజయాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

# వేతన సంఘం సిఫారసులకు విరుద్ధంగా చట్టం

-ఉద్యోగుల సంఘాల అభ్యంతరం
-పెన్షన్ సమానత్వం కాపాడండి
-ప్రధానమంత్రికి వినతి పత్రం



**రామ కిష్టయ్య సంగన భట్ల సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం,ధర్మపురి (మండలం), జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి సమర్పించిన వినతి పత్రం దేశవ్యాప్తంగా పెన్షనర్లలో నెలకొన్న ఆందోళనను స్పష్టంగా ప్రతిబింబిస్తోంది. 2026 మార్చి 25 తేదీతో జారీ చేసిన ఈ మెమొరాండంలో,2025లో అమలులోకి వచ్చిన "కేంద్ర సివిల్ సర్వీసెస్ (పెన్షన్) నియమాల ధృవీకరణ చట్టం"ను తక్షణమే ఉపసంహరించాలంటూ విజ్ఞప్తి చేశారు. ధర్మపురి తహసీల్దార్ ద్వారా ఈ వినతిని కేంద్రానికి పంపించారు. ఈ చట్టం ప్రకారం కేంద్ర ప్రభుత్వానికి తన పెన్షనర్లను వర్గీకరించే అధికారం కల్పించడం వల్ల, ఉద్యోగ విరమణ తేదీ ఆధారంగా పెన్షనర్ల మధ్య తేడాలు తీసుకురావడానికి అవకాశం ఏర్పడిందని సంఘం ఆందోళన వ్యక్తం చేసింది. ముఖ్యంగా పే కమిషన్ అమలుకు ముందు రిటైర్ అయిన పెన్షనర్లు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. కొత్తగా అమలులోకి వచ్చే వేతన కమిషన్ సిఫారసులు,పింఛన్ పెంపులు వంటి ప్రయోజనాలు పాత పెన్షనర్లకు అందకుండా ఉండే ప్రమాదం ఉందని ఈ మెమొరాండం స్పష్టం చేస్తోంది. ఇది ప్రభుత్వమే ప్రకటించిన సామాజిక న్యాయం,భద్రత లక్ష్యాలకు వ్యతిరేకమని సంఘం అభిప్రాయపడింది. అంతేకాకుండా భారత సుప్రీంకోర్టు ఇచ్చిన కీలక తీర్పులకు కూడా ఇది విరుద్ధమని పేర్కొంది. ముఖ్యంగా డి.ఎస్. నకారా వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలను ఉదహరిస్తూ, పెన్షన్ అనేది వృద్ధాప్యంలో భద్రత కల్పించే సామాజిక సంక్షేమ చర్య అని గుర్తుచేశారు. ఉద్యోగ జీవితంలో సేవలందించిన వారికి వారి వృద్ధాప్యంలో గౌరవప్రదమైన జీవనం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని కోర్టు స్పష్టం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. రిటైర్మెంట్ తేదీ ఆధారంగా పెన్షనర్లను వేరు చేయడం అనేది న్యాయసమ్మతం కాదని, పెరుగుతున్న ధరల ప్రభావం అందరికీ ఒకే విధంగా ఉంటుందని, కాబట్టి కొత్త పెన్షన్ విధానాల ప్రయోజనాలు అందరికీ సమానంగా వర్తించాలన్నది ఈ వినతిలో ప్రధానంగా వ్యక్తమైన అభిప్రాయం. ముఖ్యంగా 2026 జనవరి 1కు ముందు రిటైర్ అయిన వారికి ఈ చట్టం అమలైతే తీవ్ర ఆర్థిక నష్టం కలుగుతుందని హెచ్చరించారు. 7వ కేంద్ర వేతన సంఘం కూడా పాత, కొత్త పెన్షనర్ల మధ్య సమానత్వాన్ని సూచించినప్పటికీ, ఈ చట్టం ఆ సూత్రాన్ని దెబ్బతీస్తుందని సంఘం విమర్శించింది. కేంద్ర ప్రభుత్వం అప్పట్లో ఆ సిఫారసులను ఆమోదించిన నేపథ్యంలో, ప్రస్తుతం తీసుకొచ్చిన చట్టం ఆ నిర్ణయాలకు విరుద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఈ చట్టం అమలులోకి వచ్చిన ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా,దేశవ్యాప్తంగా పెన్షనర్ల అసంతృప్తిని తెలియజేయడానికి "ప్రొటెస్ట్ డే"గా మార్చి 25, 2026ను పాటించాలని ఆల్ ఇండియా స్టేట్ పెన్షనర్స్ ఫెడరేషన్ నిర్ణయించిందని మెమొరాండంలో పేర్కొన్నారు. ఈ నిరసన ద్వారా కేంద్ర ప్రభుత్వ దృష్టిని ఆకర్షించి,తమ సమస్యలను పరిష్కరించాలన్నదే లక్ష్యమని తెలిపారు. చివరగా ,కేంద్ర సివిల్ సర్వీసెస్ (పెన్షన్) నియమాల ధృవీకరణ చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని, పెన్షనర్లకు న్యాయం చేయాలని వినమ్రంగా విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తే దేశవ్యాప్తంగా లక్షలాది పెన్షనర్లు ఉపశమనం పొందుతారని,తమ జీవిత భద్రతకు భరోసా లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ధర్మపురి మండలశాఖ అధ్యక్షులు కోరిడె శంకర్,కార్యదర్శి ఇందారపు బండయ్య, జిల్లా కార్యదర్శి అలువాల దత్తాత్రి, సభ్యులు మ్యాన రాజయ్య, గొల్లపల్లి గుండయ్య, గుండి రామనాథం , నరహరి కోరిడె, రాజన్న సంగి, కొంక రామచంద్రం,ఆర్.విజయలక్ష్మి, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు.

# యుగయుగాల రామాయణ పరమార్థం : ఆచార్య నీలకంఠ శర్మ హృద్య ప్రవచనం

-వాల్మీకి శోకమే లోకానికి శ్లోకమైంది : రామాయణ ఆవిర్భావంపై విశేష విశ్లేషణ



**రామ కిష్టయ్య సంగన భట్ల సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...9440595494**

దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న ధర్మపురి క్షేత్రం, పవిత్ర గోదావరి నదీ తీరాన ఆధ్యాత్మిక చైతన్యానికి నిలయంగా భాసిల్లుతోంది. యుగయుగాలుగా భక్తుల పాలిట కల్పవృక్షమై వెలుగొందుతున్న శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయం, భారతీయ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతిబింబం. ప్రతి ఏటా ఇక్కడ నిర్వహించబడే శ్రీరామ నవరాత్రి ఉత్సవాలు కేవలం ఒక ఆచారంగా కాక,భక్తజన హృదయాలను శుద్ధి చేసే ఆధ్యాత్మిక యజ్ఞంగా కొనసాగుతున్నాయి. ఈ ఏడాది కూడా అదే వైభవంతో,శాస్త్రోక్త పద్ధతులతో ఉత్సవాలు ప్రారంభమై,భక్తులలో ఒక అనిర్వచనీయమైన అనుభూతిని నింపుతున్నాయి. ఈ ఉత్సవాల ప్రత్యేకత ఏమిటంటే,కేవలం పూజాది కార్యక్రమాలకే పరిమితం కాకుండా,రామతత్వాన్ని సామాన్య భక్తులకు చేరువ చేసేలా మేధోమథనం జరగడం. అందులో భాగంగానే,ప్రఖ్యాత సంస్కృత పండితుడు,ఉస్మానియా విశ్వవిద్యాలయ సంస్కృత శాఖ పూర్వాధిపతి ఆచార్య కశఝల నీలకంఠ శర్మ అందించిన రామాయణ ప్రవచనం ఆధ్యాత్మిక లోకాన్ని ఆలోచనల్లో ముంచెత్తింది. ఈ కార్యక్రమం ఆలయ ప్రధానార్చకులు తాడూరి రఘునాథశర్మ మార్గదర్శకత్వంలో, వంశపారంపర్య అర్చక బృందమైన తాడూరి బాలకృష్ణ శర్మ, బలరాం శర్మ, బాలచందర్ శర్మ, మోహన శర్మ, వామన శర్మల సమిష్టి కృషితో అత్యంత గంభీరంగా సాగింది. వారి ఆచరణలో కనిపించిన ఆచారశుద్ధి,సంప్రదాయాల పట్ల ఉన్న అంకితభావం ఈ ప్రవచన సభకు ఒక పవిత్రమైన పరిమళాన్ని అద్దింది. ముఖ్యంగా ప్రవచనంలోని రెండవ రోజున రామాయణ పరమార్థంపై జరిగిన విశ్లేషణ భక్తులను మంత్రముగ్ధులను చేసింది. కలియుగంలో మానవుడు ఎదుర్కొంటున్న మానసిక సంఘర్షణలకు, పాపపంకిలమైన జీవనశైలికి రామాయణం ఏ విధంగా పరిష్కారం చూపుతుందో నీలకంఠ శర్మ ఆచార్యులు సోదాహరణంగా వివరించారు. రామాయణ ప్రాదుర్భావం వెనుక ఉన్న కరుణారసాన్ని ఆయన వివరిస్తూ, వాల్మీకి మహర్షి జీవితంలోని క్రౌంచపక్షి సంఘటనను ప్రస్తావించారు. తమసా నదీ తీరాన స్నానానికి వెళ్ళిన వాల్మీకి, ఒక కిరాతుడి బాణానికి బలైన మగపక్షిని చూసి చలించి పోయారు. ఆ దుఃఖం నుండి ఉద్భవించిన "మానిషాద ..." శ్లోకమే ప్రపంచ సాహిత్యంలో తొలి అనుష్టుప్ ఛందస్సుగా అవతరించింది. అంటే, రామాయణం కేవలం ఒక వ్యక్తి చరిత్ర కాదు,అది ఆర్ద్రత నుండి పుట్టిన ఒక సానుభూతి, ఒక ధర్మ రక్షణ వాక్కు. బ్రహ్మదేవుని ఆజ్ఞ మేరకు నారదుడు అందించిన రామకథా సారాన్ని వాల్మీకి 24వేల శ్లోకాలుగా,ఏడు కాండలుగా మలిచారు. భూమిపై పర్వతాలు,నదులు ఉన్నంత కాలం రామాయణం నిలిచి ఉంటుందన్న బ్రహ్మ వాక్కు నేటికీ అక్షర సత్యంగా నిలుస్తోంది. వైదిక విజ్ఞానాన్ని సామాన్యులకు అర్థమయ్యేలా లౌకిక భాషలో అందించిన ఘనత వాల్మీకిదే. ఆ కావ్యాన్ని తన శిష్యులైన కుశలవుల ద్వారా అయోధ్య వీధుల్లో,స్వయంగా రాముడి సమక్షంలోనే గానం చేయించడం సాహిత్య చరిత్రలో ఒక అపూర్వ ఘట్టం. రామాయణంలోని ప్రతి పాత్ర మనిషికి ఒక జీవన పాఠాన్ని నేర్పుతుంది. శ్రీరాముడు 'రామో విగ్రహవాన్ ధర్మః'అన్నట్లుగా ధర్మానికి సజీవ రూపమైతే,సీతాదేవి సహనానికి, పవిత్రతకు నిలువుటద్దం. లక్ష్మణుడు నిస్వార్థ సేవకు, హనుమంతుడు భక్తి-శక్తి సమన్వయానికి ఉదాహరణలుగా నిలుస్తారు. చతుర్విధ పురుషార్థాలైన ధర్మ, అర్థ,కామ, మోక్షాలను మనిషి ఏ విధంగా సమన్వయం చేసుకోవాలో ఈ కావ్యం నేర్పుతుంది. దశరథుని పుత్రకామేష్టి యాగం నుండి ప్రారంభించి, రామావతారం వెనుక ఉన్న పరమార్థం కేవలం రావణ సంహారం మాత్రమే కాదని,మానవ జాతికి ఆదర్శప్రాయమైన జీవన విధానాన్ని (ప్రొటోకాల్ ఆఫ్ లైఫ్) చూపడమేనని ఆచార్యుల విశ్లేషణ స్పష్టం చేసింది. సీతారాముల దాంపత్యం , సోదర అనురాగం,పితృవాక్య పరిపాలన వంటి అంశాలు భారతీయ కుటుంబ వ్యవస్థకు వెన్నెముక వంటివి .ధర్మపురి క్షేత్రంలో జరిగిన ఈ ఆధ్యాత్మిక సభ భక్తులలో నూతన చైతన్యాన్ని రగిలించింది. రామాయణం ఒక పురాణం కాదు, అది నిరంతరం ప్రవహించే జీవనది. ఆ నదిలో మునిగిన ప్రతి భక్తుడు పునీతుడవుతాడనే సందేశం ఈ ప్రవచనాల ద్వారా ధర్మపురి క్షేత్రం నుండి గలగలా గోదావరి సాక్షిగా ప్రతిధ్వనించింది. సంప్రదాయాన్ని కాపాడుకుంటూనే,ఆ సంప్రదాయంలోని విజ్ఞానాన్ని సమాజానికి పంచడం మనందరి బాధ్యత అని ఈ కార్యక్రమం నిరూపించింది. సీతారామచంద్రుని కృపతో, ఇలాంటి ఆధ్యాత్మిక విందులు సమాజంలో శాంతిని, సమరసతను నింపుతాయనడంలో ఎటువంటి సందేహం లేదు.

## బిఆర్ఎస్ చెగ్యాం, తాళ్ళకొత్తపేట గ్రామ శాఖ అధ్యక్షుల ఎన్నిక



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 25 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంచెగ్యాం,తాళ్ళకొత్తపేట బిఆర్ఎస్ గ్రామశాఖల అధ్యక్షులు గా,దనిశెట్టి శ్రీనివాస్,రంగు భూమయ్య లను మాజీ మంత్రి కొప్పులఈశ్వర్ ఆదేశాల మేరకు పార్టీ శ్రేణులుబుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు బి ఆర్ ఎస్ మండల శాఖ ప్రకటించింది. ఏఎంసి మాజీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్, పార్టీ ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్ ఆధ్వర్యంలో ఈ ఎన్నికలు జరుగగా ఎన్నికైన గ్రామ శాఖల అధ్యక్షులను సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో నాయకులు రంగు తిరుపతి గౌడ్, రామిల్ల సనిల్, ద్యావన పెల్లి సుధాకర్, ధ్యావన పెల్లి ఎల్లయ్య, చొప్పదండి సంతోష్, సామల రాజయ్య, కోల సతీష్, కొమ్మటిరెడ్డి రాంరెడ్డి, దేవేందర్, కోల బలరాం, లింగస్వామి, ప్రసాద్, నరేష్, అనిల్, సంతోష్, శ్రీనివాస్, తిరుపతి, మహేష్ , బాదం స్వామిరెడ్డి , గుండ లచయ్య మహేందర్, కోమటి రెడ్డి సింధూజరెడ్డి,బొప్ప కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 28న వెల్గటూర్ వారసంత వేలం

**చురకలు,విలేఖరి,వెల్గటూర్,మార్చి 25 :** జగిత్యాల జిల్లా మండల కేంద్రం వెల్గటూర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించే వారసంత కు 2026,27 సంవంత్సరానికి గాను ఈనెల 28 శనివారం స్థానిక గ్రామపం చాయతీ కార్యాలయంలో సర్పంచ్ బండమీది కవిత అధ్యక్షతన వారసంత వేలం పాట నిర్వహించనున్నట్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి ఓ ప్రకట నలో పేర్కొన్నారు. వేలం పాటలో పాల్గొనేవారు ఆధార్ కార్డు,డిపాజిట్ రసీదుతో పంచాయ తీ కార్యాలయంలో సంప్రదించాలని,వేలంపాట అప్సెట్ ధర రూ,1,69,103 గా నిర్ణయించినట్లు తెలిపారు. పూర్తి వివరాల కోసం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సంప్రదించా లని కోరారు.

## వెల్గటూర్ ఏఎంసి చైర్మన్, కాంగ్రెస్ పార్టీకి రాజీనామా



**చురకలు,విలేఖరి, వెల్గటూర్,మార్చి 25 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవితోపాటు కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి గుండాటి గోపిక జితేందర్ రెడ్డి బుధవారం రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. 2024 ఆగస్టు 30 తేదీన చైర్మన్‌గా పదవి భాద్యతలు స్వికరించిన ఆమె రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్‌నేత మాజీ మంత్రి తాటిపర్తి జీవన్‌రెడ్డి రాజీనామా కు మద్దతుగా తమ పదవికి,పార్టీకి, రాజీనామా చేస్తున్నట్లు గుండాటి గోపిక జితేందర్ రెడ్డి వెల్లడించారు. తమ రాజీనామా పత్రాన్ని సంబంధిత అధికారులకు పంపిస్తున్నట్లు తెలిపారు.

## అంజన్న ఆలయానికి సౌండ్ సిస్టమ్ వితరణ



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 25 :** జగిత్యాల జిల్లా మండల కేంద్రం వెల్గటూర్ శ్రీరామ భక్తాంజనేయ స్వామి ఆలయానికి ఎస్ కె ఆర్ క్రషర్ అధినేత మల్రాజ్ శ్యామ్ రావు ఆయన సతీమణి దీపమాల జ్ఞాపకార్థం 50,వేల విలువచేసే మైక్ సౌండ్ సిస్టమ్ బుధవారం ఆలయ కమిటీ కి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ఛైర్మెన్ మేరుగు నరేష్ గౌడ్ మాట్లాడు తూ అడిగిందే తడువుగాసౌండ్ సిస్టమ్ ను అందించి ఉదారత చాటిన శ్యాంరావు కు కృతజ్ఞత లు తెలిపారు. ఆలయ అభివృద్ధి కోసంరాబోయే రోజుల్లో కూడా తనవంతు సహాయసహకారాలు అందిస్తానని శ్యాంరావు హామీ ఇవ్వడం పట్ల ఆలయ కమిటీ సంతోషంవ్యక్తం చేసింది. రాబోయే శ్రీరామనవమి ఉత్సవాలకు అంజన్నఆలయ ముస్తాబుకు చర్యలు తీసుకుంటున్నట్లు కమిటీ తెలిపింది.

# భవిత కేంద్రం సేవలు వినియోగించుకోవాలి





**-వారంలో రెండు రోజులు సేవలు అందుబాటులో..**
**-కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**ఎల్లారెడ్డిపేటలో భవిత కేంద్రం ప్రారంభం**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట, మార్చి -25:** దివ్యాంగ విద్యార్థులు భవిత కేంద్రం సేవలు వినియోగించుకోవాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. ఎల్లారెడ్డిపేట మండలకేంద్రంలో భవిత కేంద్రాన్ని కలెక్టర్ బుధవారం ప్రారంభించారు. భవిత కేంద్రం పరిధిలో మొత్తం ఎందరు దివ్యాంగులు ఉన్నారు? ఏ ఏ సేవలు వారికి అందిస్తారో ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో భవిత కేంద్రం అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. దీని సేవలను దివ్యాంగ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి బుధవారం, గురువారం ఐఈఆర్పీ, ఫిజియోథెరపిస్ట్ సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. అనంతరం మండల సమాఖ్య భవనాన్ని పరిశీలించి, ఎందరు సభ్యులు ఉన్నారని, స్వయం ఉపాధి, సంఘాల ఆర్థిక కార్యకలాపాలపైన ఆరా తీశారు. అక్కడి నుంచి జూనియర్ కళాశాల మైదానంలో పనులను పరిశీలించి.. అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సబేరా బేగం, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ సుజాత, ఎంపీడీఓ సత్తయ్య, ఎంఈవో కృష్ణహరి, తదితరులు పాల్గొన్నారు.

# అది బడ్జెట్ కాదు అంకెల గారడి

**చురకలు విలేఖరి చిగురుమామిడి మార్చి 25:** రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ అనుమానాలను రేకెత్తిస్తోందని ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే విధంగా లేదని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వి సతీష్ కుమార్ విమర్శించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. బడ్జెట్‌ను "బోగస్ బడ్జెట్" గా అభివర్ణించారు. ప్రభుత్వం అంకెలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోందని, ఇది వాస్తవాలకు దూరంగా ఉన్న "అవాస్తవ బడ్జెట్" అని ఆయన విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుకు బడ్జెట్‌లో సరైన నిధుల కేటాయింపులు లేవని, కేటాయించిన నిధులు ఏమాత్రం సరిపోవని అన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా పథకాల అమలుపై స్పష్టత లేదని, బడ్జెట్



ప్రసంగంలో వీటి గురించి సరైన ప్రకటన లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం రెండు ఏళ్లలోనే భారీగా అప్పులు చేసిందని, ఇది రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పెన్షనర్లు, సింగరేణి కార్మికులు, మహిళలు, సంక్షేమ రంగాలకు ఈ బడ్జెట్ వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని ఆయన విమర్శించారు. రాష్ట్ర పెట్టుబడులు, పారిశ్రామిక అభివృద్ధిపై ప్రభుత్వం శ్వేతపత్రం (ఔష్ట్రఉవ ఙ్ఖుజూవతీ) విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నో హామీలు ప్రజలకు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని.. ఆనాడు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్క హామీ నిలబెట్టుకోలేదని మండిపడ్డారు. 420 హామీలు ఇచ్చి కేవలం నామమాత్రంగా కూడా ఒకటి రెండు అమలు చేయడం లేదని అన్నారు. రాష్ట్రానికి దిక్సూచిగా ఉండాల్సిన ముఖ్యమంత్రి ఇష్టారాజ్యంగా మాట్లాడుతూ.. రాష్ట్ర పరువును బజారుకుడిస్తున్నారని అన్నారు. ఒకవైపు రాష్ట్రాన్ని దివాలా తీసింది అని పేర్కొంటూ.. జాతీయస్థాయిలో రాష్ట్ర పరువు తీస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి తీరు కారణంగా రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ పూర్తిగా పడిపోయిందని, రైతులకు మళ్లీ ఇబ్బందులు ఎదురవుతున్నాయని.. యూరియా బస్తాల కోసం క్యూ లైన్ లో నిలుచోవలసిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ముఖ్యమంత్రికి పరిపాలన తెలియడం లేదని, ఆయన ప్రజలకు రైతులకు యువతకు విద్యార్థులకు భరోసా ఇవ్వలేకపోతున్నారని అన్నారు. గతంలో కెసిఆర్ చేసిన అభివృద్ధి కనిపిస్తోంది కానీ.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అప్పులు తప్ప చేసిందేమీ లేదని మండిపడ్డారు. బడ్జెట్లో బడుగు బలహీన వర్గాలను విద్యారంగాన్ని తీవ్రంగా విస్మరించారని తెలిపారు.

# అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి స్వగృహంలో శ్రీరాముని ఎదుర్కోలు

**చురకలు విలేఖరి కరీంనగర్, మార్చి, 25:** శ్రీ సీతరాముని కళ్యాణ మహోత్సవం జగత్తుకు గొప్ప వేడుక అని మరియు భక్తి పారవశ్యానికి వేదికని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు & విఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు "అల్ఫోర్స్" డాక్టర్ వి. నరేందర్ రెడ్డి సప్తగిరి కాలనీలోని గల శ్రీ కోదండ రామాలయంలో నిర్వహించబోయే శ్రీరాముని కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరిం చుకొని వారి స్వగృహంలో నిర్వహించినటువంటి ఎదుర్కోలు మహోత్సవానికి ప్రధాన కర్తగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు ప్రజలందరికీ ముందస్తుగా శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేసి ప్రతి ఒక్కరూ రామ నామా న్ని జపించాలని, శుభ ఫలాలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి అధ్యక్షులు గౌతమ్ రావు , ఆలయ కమిటీ సభ్యులు తుమ్మల రమేష్ రెడ్డి , పి రాజిరెడ్డి , శ్రీహరిరెడ్డి , జి.రాజిరెడ్డి , పివి మాధవ్ రాజు , ప్రధాన అర్చకులు రామాచార్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.



## అసైన్డ్ భూమిని వడ్ల కొనుగోలు కేంద్రంకు ఇప్పించండి

**-జిల్లా కలెక్టర్‌కు దండు శ్రీనివాస్ వినతి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 25 :** ఎల్లారెడ్డిపేట మండలం తిమ్మాపూర్ గ్రామంలోని మైసమ్మ బోరు వద్ద గల అసైన్డ్ భూమి సర్వే నంబర్ 105 లోని 8 ఎకరాల ఖాళీ స్థలం తిమ్మాపూర్ గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రం కు కేటాయించాలని తిమ్మాపురం రైతు వ్యవసాయ కమిటీ అధ్యక్షులు దండు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ను గుండారంలో కలిసి వినతి అందజేశారు. తిమ్మాపురం గ్రామంలో 300 మందికి పైగా రైతులం ఉన్నామని కళ్ళం లేక రోడ్లపై వడ్లను ఆరబెట్టి ఇబ్బందులకు గురవుతున్నామని పలు మార్లు తహసిల్దార్ కు విన్నవించుకున్నామని తహసిల్దార్ ఆర్ఐకి చెప్పి అట్టి స్థలం చదను చేసి అక్కడ గత సంవత్సరం వరి ధాన్యం ఆర బెట్టుకోవడం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు,

## అంగన్వాడి సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి



**చురకలు విలేఖరి వేములవాడ, మార్చి, 25 :** అంగన్వాడి సెంటర్లలో అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని 14వ వార్డు కౌన్సిలర్ తూము మధు ప్రజలను కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న శిశు సంక్షేమ అభినయ్ కార్యక్రమాన్ని వేములవాడ మున్సిపల్ పరిధిలోని 14వ వార్డులో బుధవారం ఘనంగా నిర్వహించారు. 14వ వార్డులోని అంగన్వాడీ బడి లో పిల్లల వారోత్సవాల సందర్భంగా ప్రతి నెల గర్భిణీ స్త్రీ లకు శ్రీమంతం, చిన్న పిల్లలకూ అన్న ప్రాసన చేశారు. పుట్టిన ప్రతి శిశు రెండు సంవత్సరాలు ప్రతి రోజు 16 కోడిగుడ్ల తో పాటు పౌష్టికాహారం అందజేస్తున్నారు. 3 సంవత్సరాల నుండి 5 సంవత్సరాల వరకు అంగన్వాడీ వచ్చి ప్రతి రోజు ఒక కూర అన్నము ఒక ఎగ్ తిని వెళ్ళాల నీ సూచించారు. ప్రతి నెల వాతావరానికి పరిస్థులకు అనుగుణంగా పిల్లలకు గర్భిణీ స్త్రీ లకు పోష్టికాహారం అందిస్తున్నారు. 14 వార్డులో 95 మంది పిల్లలు ఉన్నట్లు అంగన్వాడి ఇంచార్జ్ తెలిపారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని చెప్పడం జరిగింది మరి ఈ కాయక్రంమలో వార్డు అధికారి పరుశురాం, అంగన్వాడీ టీచర్ శారదా, మహిళలు గర్భిణీ స్త్రీలు పిల్లలు పాల్గొన్నారు.

## పిన్ లాండ్ దేశ సందర్శనకు వీణవంక మండల విద్యాధికారిని ఎంపిక



**చురకలు విలేఖరి వీణవంక మార్చి 25:** ఏప్రిల్ 21 నుండి 24 వరకు పిన్ లాండ్ దేశ విద్యా విధానాన్ని అధ్యయనం చేయడానికి రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం 28జిల్లాల నుండి ఒక్కొక్కరిని ఎంపిక చేయగా,కరీంనగర్ జిల్లా నుండి వీణ వంక మండలంలో నీ మామిడాల పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు, మండల విద్యాధికారిని సుద్దాల శోభారాణి నీ ఎంపికచేసి నట్లు రాష్ట్ర విద్యా శాఖ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈమె ఎంపికట్ల మండలములో నీ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,సర్పంచులు ,ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం హర్షం వ్యక్తం చేశారు.

## 61వ డివిజన్లో అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన



**కరీంనగర్ మార్చి 25:** నగరంలోని 61వ డివిజన్ కాశ్మీర్ గడ్డ సంతోష్ నగర్ సెక్టార్ లోని అంగన్వాడి కేంద్రంలో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య మహిళ అన్నప్రాసన కార్యక్రమానికి 61వ డివిజన్ కార్పొరేటర్ ఆతిఫ్ ఆతిన ముఖ్యఅతిథిగా పాల్గొని చిన్నారులకు అన్నప్రాసన గావించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఆతిన మాట్లాడుతూ డివిజన్లోని గర్భిణీలు బాలింతలు ప్రభుత్వం ద్వారా వచ్చే పోషకాహారాన్ని తీసుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు. తల్లిపాలు శ్రేయస్కరమని పుట్టిన చిన్నారికి ముర్రుపాలు పట్టించాలన్నారు. డివిజన్లోని పలువురు తల్లులకు పోషకాహారం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త హసీనా సుల్తానా, ఆర్పి అస్రా, ఏఎన్ఎం సంతోషి కుమారి తదితరులు పాల్గొన్నారు.

## వదంతులను నమ్మకండి.. పెట్రోల్ మరియు డీజిల్ (ఇంధన) నిల్వలు పుష్కలంగా ఉన్నాయి:

### -పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం స్పష్టీకరణ



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మార్చి 25 :** పశ్చిమ ఆసియాలో నెలకొన్న ప్రస్తుత యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో ఇంధన కొరత ఏర్పడుతుం దంటూ వస్తున్న వార్తలపై కరీంనగర్ పోలీస్ కమిషనర్ స్పందించారు. ఈ మేరకు ప్రజలకు పలు సూచనలు చేస్తూ ప్రకటన విడుదల చేశారు. కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని అన్ని పెట్రోల్ బంకుల్లో సరిపడినంత పెట్రోల్, డీజిల్ నిల్వలు అందుబాటులో ఉన్నాయ న్నారు. ఇంధన సరఫరా వ్యవస్థ ఎప్పటిలాగే సక్రమంగా కొనసాగుతోంది. ఎక్కడా ఎటువంటి కొరత లేదు. సోషల్ మీడియాలో లేదా ఇతర మార్గాల్లో వచ్చే తప్పుడు సమాచారాన్ని, పుకార్లను నమ్మి ప్రజలు ఆందోళన చెందవద్దన్నారు. కొరత ఏర్పడుతుందనే భయంతో అవసరానికి మించి ఇంధనాన్ని కొనుగోలు చేయవద్దని, ఇళ్లలో నిల్వ చేయడం ప్రమాదకరమని కమిషనర్ హెచ్చరించారు. "ప్రజలు శాంతంగా ఉండాలి. ప్రభుత్వం మరియు పోలీస్ యంత్రాంగం ఇచ్చే అధికారిక సమాచారాన్ని మాత్రమే నమ్మాలి. అత్యవసర పరిస్థితులు ఏవీ లేవు, కావున ఎవరూ భయపడాల్సిన అవసరం లేదు. తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా సీపీ హెచ్చరించారు .

## ఆక్రమిత ప్రభుత్వ భూమి స్వాధీనం అభివృద్ధికి గ్రామ సభ తీర్మానం

### - గోపాల్‌పల్లెలో సర్వే నంబర్ 1018 కేటాయింపుకు ఏకగ్రీవ నిర్ణయం



**చురకలు, విలేఖరి, ముస్తాబాద్, మార్చ్ 25 :** ముస్తాబాద్ మండలం గోపాల్‌పల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని నామాపూర్ శివారులో ఉన్న సర్వే నంబర్ 1018 ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైనట్లు గుర్తించారు. ఈ భూమిని స్వాధీనం చేసుకుని గ్రామ అభివృద్ధి పనులకు వినియోగించాలని గ్రామ సభలో తీర్మానించారు. సర్పంచ్ భూక్య సునీత అధ్యక్షతన గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన సాధారణ గ్రామ సభలో ఈ అంశంపై చర్చించి, సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. గ్రామ పంచాయతీ భవనం, ఐకేపీ సెంటర్, వీఓ భవనం, వ్యవసాయ గిడ్డంగులు మరియు వైకుంఠధామం నిర్మాణం కోసం ఈ స్థలాన్ని కేటాయించాలని తీర్మానంలో పేర్కొన్నారు.

# కమిషనరేట్ ముట్టడి

**-జర్నలిస్టుల ర్యాలీ, ధర్నాతో దద్దరిల్లిన సమాచార భవన్**
**-విజయవంతంగా ఛలో హైదరాబాద్**
**-వివక్ష విడనాడకపోతే రాష్ట్రవ్యాపిత ఆందోళన**
**-టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య**




**చురకలు విలేఖరి హైదరాబాద్, మార్చి 25:** జర్నలిస్టుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అవలంబభిస్తున్న నిర్లక్ష్యవైఖరి, వివక్ష ధోరణికి నిరసనగా అనేక మంది జర్నలిస్టులు బుధవారం హైదరాబాద్ మాసబ్ ట్యాంక్‌లోని రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ(ఐఅఃడ్ పీఆర్) కమీషనర్ కార్యాలయం(సమాచార భవన్) ముట్టడించారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూ జేఎఫ్) ఇచ్చిన రాష్ట్రవ్యాప్త జర్నలిస్టుల "ఛలో హైదరాబాద్"కార్యక్రమం పిలుపు మేరకు వివిధ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన జర్నలిస్టులు ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఐఅండ్ పీఆర్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసన ప్రదర్శన జరిపారు. అనంతరం జర్నలిస్టులు ప్రధాన ప్రవేశ ద్వారం ముందు బైఠాయించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వివక్షకు వ్యతిరేకంగా జర్నలిస్టులు చేసిన నినాదాలతో సమాచార భవన్ దద్దరిల్లింది. ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్లుగా జర్నలిస్టుల పట్ల వివక్ష చూపుతుందని, జర్నలిస్టుల సమస్యలను విస్మరించిందని విమర్శించారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో జర్నలిస్టుల సంక్షేమం ఊసే లేదని, కనీసం జర్నలిస్టుల సంక్షేమం గురించి ఒక్క మాట కూడా చెప్పకుండా, నిధులు కేటాయించకుండా దారుణమైన అన్యాయం చేసిందని అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వలేదని, హెల్త్ కార్డులు సైతం ఇవ్వలేకపోయిందని ఆయన దుయ్యబట్టారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల ఊసే లేదని, సుప్రీం కోర్టు తీర్పును సాకుగా చూపి ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా తప్పుకుంటుందని ఆరోపించారు. పదవీవిరమణ పొందిన పాత్రికేయులకు అనేక రాష్ట్రాలలో పెన్షన్ ఇస్తుండగా, మన రాష్ట్రంలో ఏ ఒక్కరికీ పెన్షన్ ఇవ్వడంలేదని అన్నారు. చిన్న, మధ్య తరహా పత్రికలు, పీరియాడికల్స్ ను పూర్తిగా అణిచివేస్తున్నదని, గత రెండేళ్లుగా అడ్వర్టైజ్మెంట్స్ బిల్స్ చెల్లించలేదని ధ్వజమెత్తారు. ఆర్ ఎన్ ఐ, పీఆర్ జిఐ రిజిస్ట్రేషన్ తో నడుస్తున్న అనేక చిన్న, మధ్య తరహా పత్రికలను ఎంపానల్మెంట్ చేయడం లేదని, కనీసం ఆ పత్రికలకు అక్రెడిటేషన్ కార్డులు కూడా ఇవ్వకపోవడం దారుణమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ఎన్నికల్లో జర్నలిస్టులకిచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ అమలు చేయకుండా మోసం చేశారని మామిడి సోమయ్య ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం ఇదే విధంగా జర్నలిస్టుల సంక్షేమానికి ఎటువంటి చర్యలు తీసుకోకుండా వివక్ష చూపుతూ, నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తే రాష్ట్రవ్యాప్తంగా త్వరలో జర్నలిస్టుల చైతన్య యాత్రతో ప్రజల్లోకి వెళతామని మామిడి సోమయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జై స్వరాజ్ పార్టీ అధినేత కాసాని శ్రీనివాసరావు గౌడ పాల్గొని సంపూర్ణ మద్దతు తెలిపారు. ఆయన మాట్లాడు జర్నలిస్టులను విస్మరించే ప్రభుత్వాలకు పుట్టగతులు ఉండవని అన్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఫెడరేషన్ రాష్ట్ర కో- కన్వీనర్లు బండి విజయకుమార్, వల్లాల జగన్, తన్నీరు శ్రీనివాస్, కుడితాడు బాపూరావు, నేషనల్ కౌన్సిల్ సభ్యులు జగదీశ్వర్, ఎర్రమిల్లి రామారావు, రాష్ట్ర నాయకులు కే. పాండురంగారావు, పొట్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మహమ్మద్ రఫీ, పద్మనాభరావు, ఉమామహేశ్వరరావు, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవి, కో-కన్వీనర్లు ఆర్. శ్రీనివాస్ గౌడ్, సంతోష్, బ్రహ్మం, మహిళా నాయకులు సాజిదా, మంజులారెడ్డి, శివపార్వతి, సుస్మిత, తీగవరపు శాంతి, వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఐఅండ్ పిఆర్ డైరెక్టర్ కిషోర్ బాబు కు అందజేశారు.

# ఇండ్లులేని భూమిలేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు

**-సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గంలో వెయ్యి ఇందిరమ్మ ఇల్లను ఈ నెలాఖరు వరకు ప్రారంభించుకోబోతున్నాం**
**-సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 25 :** ఇండ్లులేని భూమిలేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు రెండవ విడత ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ నిర్ణయించిందని సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి వెల్లడించారు, ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బాకూరు పల్లి నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి వివో బిల్డింగ్‌కు సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి గ్రామ సర్పంచ్ బొడ్డు జయశ్రీ భాగ్యరాజ్ తో కలిసి భూమి పూజ చేశారు, అనంతరం గ్రామస్తులను ఉద్దేశించి సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి మాట్లాడు తూ కూట్లో రాతు తీయ్యనోడు ఏట్లో రాతులు తీసినట్లు కొందరు బి ఆర్ ఎస్ సన్నాసులు మాట్లాడుతున్నారని ఆయన ఎద్దేవ చేశారు, బిఆర్ఎస్ పార్టీ 10 ఏళ్లలో తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని 8 లక్షల 50 కోట్ల రూపాయల అప్పులు పాలు చేసిందని వాళ్లు చేసిన అప్పులకు కాంగ్రెస్ సర్కార్ 6,600 కోట్ల రూపాయల మిత్తి కడుతుందన్నారు ప్రజలకు ఇచ్చినటు వంటి హామీలను ఏ ఒక్కటి కూడా బి ఆర్ ఎస్ ప్రభుత్వం నెరవేర్చలేదని ఆయన విమర్శించారు, ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నంగా ఉన్నప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి మీకు ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారంగా ఒక్కొక్కటిగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకపోతున్నాడు అన్నారు. ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదని ఆయన విమర్శిం చారు, ఒకచోట కూర్చుండి మహిళల నిర్ణయాలు మహిళలు తీసుకోవడం కోసం సిరిసిల్ల నియోజకవర్గంలో 123 వివో బిల్డింగులు మంజూరు చేయడం జరిగిందన్నారు, ఇంకా ఇవ్వవలసి ఉందన్నారు గంభీరావుపేట మండలంలో 9 వివో బిల్డింగులు ఇవ్వవలసి ఉండగా మూడు వివో బిల్డింగులు మాత్రమే ఇవ్వడం జరిగిందని ఇంకా 6 త్వరలో మంజూరు చేస్తామన్నారు, ఎలక్షన్లు అయ్యే వరకే రాజకీయాలని ఎన్నికలు అయిన తరువాత మన మందరము కలిసికట్టుగా పనిచేసే అభివృద్ధికి బాటలు వేద్దాం అన్నారు, నూతన రాచర్ల బాకురు పల్లి గ్రామ పంచాయితీకి ఎనిమిది లక్షల తో డ్రైనేజీ ఐదు లక్షలు సీసీ రోడ్డుకు మూడు లక్షలు మరో సీసీ రోడ్డుకు 10 లక్షలు వివో బిల్డింగుకు 20 లక్షలు గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణానికి మంజూరు చేయడం జరిగిందన్నారు, విద్యార్థుల కోసం రీడింగు రూము స్మశాన వాటిక రెండు కల్వర్టులు ఇప్పించడానికి కృషి చేస్తానన్నారు, ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ షేక్ సబేరా బేగం, ఏం సి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య పాల్గొని ప్రసంగిం చారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్తయ్య ఉపసర్పంచ్ పడిగెల రవీందర్ గుప్తా, దుండిరావుపేట సర్పంచ్ మల్లు గారి నర్సాగౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ గౌస్ భాయ్, నాయకులు బండారి బాల్రెడ్డి సూది రాజేందర్ మహేందర్ భీమయ్య దేవేందర్ దండు శ్రీనివాస్ నెమలికొండ సత్తయ్య వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు, కాంగ్రెస్ పార్టీ లో వార్డు సభ్యులు 20 మంది కార్యకర్తల చేరిక రాచర్ల బాకురుపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ బొడ్డు జయశ్రీ భాగ్యరాజు ఉపసర్పంచ్ పడిగల రవీందర్ గుప్తా ఆధ్వర్యంలో బుధవారం వార్డు సభ్యులు గొట్టే ముక్కల అశోక్ అడప రూప జంగల రాజు సేవలాల్ తండ ఉప సర్పంచ్ భూక్య శ్రీనివాస్ గుగులోత్ తిరుపతి రాచిన్న బకరుపల్లి గ్రామపంచాయతీకి చెందిన మరో 20 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీఇంచార్జీ మహేందర్ రెడ్డి ఆహ్వానించారు

# కరువు కాటకాలు తొలగించి... రైతు మురిసేలా వర్షాలు కురియాలి

**-జువ్వాడి కృష్ణారావు**

**చురకలు ప్రతినిధి కోరుట్ల మార్చి 25 :** కరువు కాటకాలు తొలగిపోయి సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు పండాలని రైతులు ఆనందంగా ఉండాలని గంగమ్మ తల్లిని ప్రార్థిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు నెత్తిన బోనం ఎత్తుకుని భక్తిశ్రద్ధలతో ఊరేగారు .కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామంలో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో బుధవారం గంగమ్మ తల్లి జాతర కార్యక్రమం ఘనంగా జరిగింది ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా



హాజరైన జువ్వాడి కృష్ణారావు సంప్రదాయబద్ధంగా బోనం ఎత్తుకుని ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంగమ్మ తల్లి కృపా కటాక్షాలతో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు పండాలని ప్రజలు సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నట్లు తెలిపారు రైతుల జీవితాల్లో సిరిసంపదలు నిండాలని ప్రతి ఇంట ఆనందం వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల కాంగ్రెస్పార్టీ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి గ్రామ అధ్యక్షులు మర్రిపల్లి జనార్ధన్ నేమిళ్ల రామ్మోహన్ పల్లికొండ లక్ష్మీనారాయణ తోకల అక్షయ్ మేకల శ్రీనివాస్ అల్లెప గంగాధర్ బోధనపు కిరణ్ దొమ్మాటి తిరుపతి గౌడ్ ఐలేని జగదీశ్వర్ సోహెల్ తదితర గంగపుత్రులు నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెన్షన్ వ్యాలిడేషన్ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలి

**-నల్ల బ్యాడ్జీలతో పెన్షనర్ల భారీ నిరసన**

**-ఆర్డీవో వద్ద ప్రధానికి విజ్ఞాపన పత్రం సమర్పణ**

**చురకలు ప్రతినిధి కోరుట్ల మార్చి 25 :** కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన పెన్షన్ వ్యాలిడేషన్ బిల్లు చట్టంగా మారడం లక్షలాది మంది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లకు పెనుభూతంలా మారిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘ నాయకులు విమర్శించారు బుధవారం జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో



సంఘ నాయకులు ఆర్డీవోకు వినతి పత్రాన్ని సమర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ చట్టం పెన్షనర్లకు ముప్పు కలిగించే గొడ్డలి పెట్టు లాంటి చర్య అని ఆవేదన వ్యక్తం చేశారు ఈ చట్టం ద్వారా పెన్షనర్లను రెండు వర్గాలుగా విభజించడం శోచనీయమని పేర్కొన్నారు 2026 జనవరి 1వ తేదీకి ముందు రిటైర్డ్ అయిన ఉద్యోగులకు ఎలాంటి వేతన పెంపుదల లేకపోవడం కరువు భత్యం నిలిపివేయడం దారుణమని మండి పడ్డారు రిటైర్డ్ అయిన సమయంలో ఉన్న పెన్షన్ను మాత్రమే చెల్లించే విధంగా నిబంధనలు రూపొందించడం పెన్షనర్ల అస్తిత్వానికే ముప్పు అని తెలిపారు కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు దీనికి నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి ఆందోళనలు చేపడుతున్నట్లు తెలిపారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి విజ్ఞాపన పత్రాలు పంపినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు ప్రకాష్ అసోసియేట్ అధ్యక్షుడు ఉయ్యాల నరసయ్య ప్రధాన కార్యదర్శి సుధాకర్ కోశాధికారి మురళి వైస్ ప్రెసిడెంట్లు భూపతి శ్రీదేవి కిషన్ శంకర్ రాజ గంగాధర్ సంఘ ప్రతినిధులు సభ్యులు పాల్గొన్నారు.

# పెన్షన్‌కు కోతలు పెట్టె చట్టాన్ని ఉపసంహరించాలి

**-పెన్షనర్స్ సంఘాల నిరసన ప్రదర్శనలు**

**చురకలు విలేకరి,జగిత్యాల మార్చి 25 :** పెన్షన్ కు కోతలు పెట్టె చట్టాన్ని ఉపసంహరించుకోవాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ కేంద్ర ప్రభుత్వంను డిమాండ్ చేశారు.బుధ వారం కలెక్టర్ కార్యాలయం ముందు పెన్షనర్స్ నిరసన దీక్ష,ప్రదర్శన నిర్వహించి,ప్రధాన మంత్రికి అడిషనల్ కలెక్టర్ బి.ఎస్.లత ద్వారా వినతి పత్రం పంపారు. ఈ సందర్భంగా హాజరైన హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ పెన్షనర్లను విభజించి చూడటాన్ని



భారత రాజ్యాంగం ఆర్టికల్ 14కి విరుద్ధమన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వాలిడేషన్ యాక్ట్-2025ను ఉపసంహరించాలన్నారు.అనంతరం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి పోస్టు కార్డుల ద్వారా వాలిడేషన్ చట్టం రద్దుకు వినతులు పంపారు.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ పెన్షనర్లను విభజించి చూడటాన్ని భారత రాజ్యాంగం ఆర్టికల్ 14కి విరుద్ధమన్నారు.ఈ వాలిడే షన్ చట్టంలో పాత పెన్షన్ విధానం కింద పదవీ విరమణ చేసిన ఉద్యోగులను 2026 జనవరి 1కి ముందు,ఆ తరువాత పదవీ విరమణ చేసిన వారిగా విభజిస్తున్నారనే మా సంఘాలు ఆందోళనలు జరుపుతున్నాయని, కేంద్ర ప్రభుత్వం స్పందించి వాలిడే షన్ యాక్ట్ ఉపసంహారం చేసేంత వరకు పోరాటాలు కొనసాగుతునే ఉంటాయన్నారు.ఈ కార్యక్రమాల్లో టి.పి.సి.ఏరాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్,జిల్లా కార్యదర్శి పి.సి. హన్మంత్ రెడ్డి, కోశాధికారి గౌరి శెట్టి విశ్వ నాథమ్,ఎం.డి.యాకూబ్, సహాయ అధ్యక్షులు బొల్లం విజయ్, ఎస్.జి.పి. ఏ.టి.జిల్లా అధ్యక్షులు పూసాల అశోక్ రావు,కార్యదర్శి వి. పురుషోత్తం రావు,రెవిన్యూ యాకూబ్, పబ్బా శివానందం బాల శేఖర్,అభిద్ ఖాన్, రాం కిషన్, నారాయణ, పరంధాములు,ఎం. డి. ఎక్బల్, సత్యనారాయణ, ప్రకాష్ రావు,వివిధ మండలాల పెన్షనర్లు పాల్గొన్నారు.

# రాజీనామా చేసిన జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు

**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 25 :** జగిత్యాల జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు టి.విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి తన పదవి కి రాజీనామా చేశారు. బుధవారం మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి కాంగ్రెస్పార్టీకి రాజీనామా చేయగా, ఆయనకు మద్దతుగా విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి తన పదవికి రాజీనామా చేసి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ గత 20 మాసాలుగా కాంగ్రెస్ పార్టీలో జీవన్రెడ్డి, నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలకు జరుగుతున్న అన్యాయంపై పలుమార్లు అధిష్టానం దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోకపోవడంతో తాము ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు.



## ఈ నెల 28న కళాశ్రీ ఉగాది పురస్కారాలు

**చురకలు విలేకరి, జగిత్యాల,మార్చి 25 :** జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం అధినేత గుండేటి రాజు ఆధ్వర్యంలో ఈ నెల మార్చి 28న స్థానిక దేవిశ్రీ గార్డెన్స్ బైపాస్ రోడ్ యందు రాత్రి 7 గంటల నుండి తెలంగాణాలో వివిధ రంగాల్లో నిష్ణాతులైన వారికి కళాశ్రీ ఉగాది పురస్కారాలు అందజేస్తున్నట్లు కళాశ్రీ గుండేటి రాజు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ప్రముఖ యూ ట్యూబ్ స్టార్స్ చే కామెడీ హంగామా మరియు గాయనీ గాయకులచే సినీ గీతాల సంగీత విభావరి కలదని కళాభిమానులు కార్యక్రమానికి విచ్చేసి విజయ వంతం చేయగలరని తెలిపారు.

## పెన్షన్ ప్రయోజనాలపై పరిమితులు విధించవద్దు



**చురకలు విలేకరి,జగిత్యాల,మార్చి 25 :** పెన్షన్ ప్రయోజనాలపై పరిమితులు విధించవద్దని కోరుతూ బుధవారం టిఎస్ఆర్ఏ జిల్లా అధ్యక్షుడు కరబూజ రవీందర్ ఆధ్వర్యంలో పెన్షనర్లు బ్లాక్ డే పాటించి జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లతకు వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెన్షనర్లు తమ హక్కులను కాపాడుకోవాలనే సంకల్పంతో నిరసన తెలుపుతున్నామని, కేంద్ర ప్రభుత్వం పెన్షన్ ప్రయోజనాలపై పరిమితులు విధించడాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొలిచాలా రవీందర్,అర్బన్ అధ్యక్షులు మెట్ట మల్లికార్జున్,కార్యదర్శి కంటే అంజయ్య,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎల్లగంగరాజం,సభ్యులు పాల్గొన్నారు.

## మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పదవికి శోభారాణి రాజీనామా



**చురకలు విలేకరి,జగిత్యాల,మార్చి 25 :** మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవికి, కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి తాటిపర్తి శోభారాణి రాజీనామా చేశారు.బుధవారం మాజీ మంత్రి జీవన్ రెడ్డి రాజీనామా చేయగా మీవేంటే మేమంటూ శోభారాణి రాజీనామా చేస్తున్నామంటూ ప్రకటించారు. శోభారాణి 1995 లో జగిత్యాల జిల్లా పెగడపల్లి జెడ్పిటిసి గా పనిచేసి గ్రామ గ్రామాన వాటర్ ట్యాంకులు నిర్మంచి మంచినీటి కొరత తీర్చారు.2019లో పెగడపల్లి మండలం బతికేపల్లి సర్పంచ్ గా ఎన్నికై గ్రామభివృద్ధికి పాటు పడ్డారు.మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మహిళా కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదులో రాష్ట్రంలోనే ఎక్కువ చేయించి,శోభారాణి పార్టీ పటిష్టతకు పాటుపడ్డారు.కాంగ్రెస్ పార్టీలో అంకితభావంతో పనిచేసిన శోభారాణి నేడు రాజీనామా చేసి కాంగ్రెస్‌తో అనుబంధాన్ని తెంచివేసుకున్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి



**చురకలు విలేకరి, మెట్‌పల్లి రూరల్,మార్చి 25 :** మెట్ పల్లి మండల గ్రామాల రైతులను దృష్టిలో ఉంచుకొని జగ్గసాగర్ గ్రామా కొండ స్వామి ఆవరణలో మొక్క జొన్న కొనుగులు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలనీ బుధవారం ఆయా గ్రామాల సర్పంచులందరు జిల్లా మార్క్ ఫెడ్ కార్యాలయంలో ఎక్స్యూటివ్ అధికారి చెక్కిళ్ల శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ మేరకు వారు మాట్లాడుతూ జగ్గసాగర్ గ్రామాన్ని అనుకోని ఉన్న చుట్టుపక్కల గ్రామాల రైతులకు వీలుగా రైతులు తమ పండించిన పంట మొక్కజొన్న కొనుగులుకు పట్టణా కేంద్రానికి తీసుకురావడం రైతులకు ఇబ్బందిగా ఉండడమే కాకుండా ముఖ్యంగా మొక్కజొన్నకు స్థలాలు లేక రోడ్డుకి ఇరువైపులా పోయడం తో ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువ ఉందని తెలిపారు.రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకోని అన్ని గ్రామాలకు అందుబాటులో ఉన్న కొండస్వామి ఆవరణలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పుల్ల సాయి గౌడ్, గూడూరి తిరుపతి, గంట రాజేశ్వర్, చిలివేరి విజయ్, రైతు కమిటి సభ్యులు డబ్బా రాజారెడ్డి, పిడుగు అంజయ్య, రాజరాపు లింగం, మనలా రాజేస్, మల్లేష్, తదితరులున్నారు.

# కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ నెలవారి నేర సమీక్షా



**చురకలు ప్రతినిధి కరీంనగర్, మార్చి 25:** కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం అధ్యక్షతన నేడు నెలవారి నేర సమీక్షా సమావేశం కమీషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలునందు నిర్వహించబడింది. ఈ సమావేశంలో అధికారులు అందరూ తమ పరిధిలోని పెండింగ్ కేసుల డైరీలను సమర్పించి, కేసుల పురోగతిని వివరించారు. కమీషనరేట్ లోని శాంతిభద్రతలు తీసుకోవలసిన చర్యలపై సుదీర్ఘంగా చర్చించారు.

సమావేశంలోని ముఖ్య అంశాలు:

ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, పెండింగ్ కేసుల సమీక్ష 2024 వరకు పెండింగ్‌లో ఉన్న పాత కేసులు మరియు ఈ ఏడాది నమోదైన తీవ్రమైన నేరాల ప్రస్తుత స్థితిగతులను సమీక్షించారు. ముఖ్యంగా ఆస్తి సంబంధిత నేరాలు, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, మరియు పోక్సో చట్టం కింద నమోదైన కేసుల్లో దర్యాప్తును వేగవంతం చేయాలని అధికారులను, సీపీ ఆదేశించారు. సైబర్ నేరాలు & సాంకేతికత: సైబర్ క్రైమ్ రిపోర్టింగ్, 'సీఐఆర్' పోర్టల్ వినియోగం మరియు సీసీటీవీ కెమెరాల జియో-ట్యాగింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రజల నుండి వచ్చే ఆన్‌లైన్ ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సీపీ అధికారులకు సూచించారు.

**మాదకద్రవ్యాలు & అక్రమ రవాణా:** ఎన్.డి.పి.ఎస్ చట్టం కింద డ్రగ్స్ నియంత్రణ, ఇసుక అక్రమ రవాణా, మరియు పీడీఎస్ బియ్యం స్మగ్లింగ్‌పై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

ట్రాఫిక్ & రోడ్డు భద్రత: రోడ్డు ప్రమాదాల నివారణకు వాహన తనిఖీలు ముమ్మరం చేయాలని, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ప్రజావాణి & ఫిర్యాదుల పరిష్కారం: కలెక్టర్ ప్రజావాణి మరియు పోలీస్ కమిషనరేట్ ప్రజావాణి ద్వారా వచ్చే దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని తెలిపారు. ఈ సమావేశంలో ట్రైనీ ఐపీఎస్ సోహం సునీల్, అదనపు డీసీపీలు వెంకటరమణ, భీంరావు , ఏసీపీలు వేణుగోపాల్, శ్రీనివాస్ జి, విజయకుమార్, వెంకటస్వామి, మాధవి, యాదగిరిస్వామి, సతీష్ లతోపాటు సీఐలు ఎస్ఐలు పాల్గొన్నారు.

### ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించిన

# ఎస్సై రాహుల్ రెడ్డి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 25:** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని స్థానిక పాత బస్టాండ్ ఆవరణలో ఎస్సై రాహుల్ రెడ్డి ఆధ్వర్యంలో వాహనదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు, అవగాహన సదస్సులో భాగంగా ఆటో డ్రైవర్స్ సరైన ధ్రువీకరణ పత్రాలు ఉంచుకుని ఆటోలు నడపాలని,ఓవర్ టేక్ చేయకుండా ఓవర్ లోడు ప్యాసింజర్ ను ఎక్కించుకోకుండా ఆటోలు నడపాలని అన్నారు, ద్విచక్ర వాహనాలు సరైన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండి హెల్మెట్ ధరించి వాహనాలు నలపాలని అన్నారు, త్రిబుల్ రైడ్ చేయవద్దు అని ఇలా అన్నారు మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్సై రాహుల్ రెడ్డి హెచ్చరించారు ఇట్టి కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు, ద్విచక్ర వాహనాదారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

### రుక్మిణీ సత్యభామ సమేత

# వేణుగోపాల స్వామి కళ్యాణం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 25 :** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి కళ్యాణం కన్నుల పండగగా జరిగింది. ఐదు గంటలకు సుప్రభాతం 6 గంటలకు గరుడసేవ ఎనిమిది గంటలకు పాతకాల పవనం 9 గంటలకు బలిహరణం ఒంటిగంటకు పూర్ణహృతి రతబల్లి రథ ప్రతిష్ట కార్యక్రమాలను బ్రహ్మశ్రీ రాచర్ల రఘురాం శర్మ బుగ్గ ఆంజనేయ శర్మ ఆలయ అర్చకులు శ్రీనివాస్ శర్మ రవీందర్ శర్మ నరహరి శర్మ బుగ్గ కృష్ణమూర్తి శర్మ రాము శర్మ వైభవంగా జరిగాయి, ఈ సందర్భంగా సిరిసిల్ల డిఎస్పి నాగేంద్ర చారి స్థానిక సర్పంచ్ కుండ రమేష్ గౌడ్, ఉప సర్పంచ్ వార్డు సభ్యులు బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, ఏఎంసి చైర్మన్ షేక్ సబీరా బేగం గౌస్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి మండల సర్పంచుల పోరం అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ గుండాడి రామిరెడ్డి నాయకులు గూడ విజయ రెడ్డి , శ్రీనివాస్ రెడ్డి గుర్రాల రాజిరెడ్డి బండారి బాల్రెడ్డి స్వామివారిని ప్రజాప్రతినిదులు కాంగ్రెస్ బిజెపి బిఆర్ ఎస్ పార్టీ నాయకులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు, ఈ సందర్భంగా రాచర్ల గొల్లపల్లి ఆర్టీసీ ఉద్యోగి గోగూరీ శంకర్ రెడ్డి దంపతులు బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు, సాయంత్రం 7 గంటలకు స్వామివారి ని రథోతం పై ప్రతిష్టించి ఘనంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రథోత్సవం జరిపారు, శివరామకృష్ణ భజన మండలి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున భక్తి పాటలతో భజన కార్యక్రమాలు జరిగాయి, ఆలయ కమిటీ వారు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుని ప్రత్యేక పూజలు పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షించారు,

# సురక్షిత డ్రైవింగ్ అలవాట్లు అలవరచుకోవాలి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 25 :** సురక్షిత ప్రయాణం అందరి బాధ్యత అని పెద్దపల్లి డిసిపి బి రామ్ రెడ్డి అన్నారు."అరైవ్ - అలైవ్ " ఫేజ్3లో భాగంగా రామగుండం రైల్వే స్టేషన్ వద్ద ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల్లో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంపొందించేందుకు నిర్వహిస్తున్న "అరైవ్ - అలైవ్" మూడో దశ కార్యక్రమంలో భాగంగా, రామగుండం పోలీస్ ఆధ్వర్యంలో రామగుండం రైల్వే స్టేషన్ వద్ద ఈరోజు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీసీపీ పెద్దపల్లి బి. రామ్ రెడ్డి , గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ , రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ హాజరై ఆటో డ్రైవర్లను ఉద్దేశించి ప్రసంగించారు. డీసీపీ మాట్లాడుతూ, రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని, అధిక ప్రయాణికులను ఎక్కించకూడదని, వేగ పరిమితులను పాటించాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. ద్విచక్ర వాహనాలు నడిపినప్పుడు హెల్మెట్ ఫోర్ వీల్స్ నడిపినప్పుడు సీట్‌బెల్ట్ వినియోగం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, పాదచారులకు ప్రాధాన్యత ఇవ్వడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల వల్ల కలిగే నష్టాలను వివరించి, సురక్షిత డ్రైవింగ్ అలవాట్లు అలవరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రామగుండం సిఐ ప్రవీణ్ కుమార్ రామగుండం ఎస్సై సంధ్యారాణి, పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 20వేల రూపాయల వితరణ



**చురకలు విలేఖరి మానకొండూర్,మార్చి, 25 :** మానకొండూరు గ్రామానికి చెందిన కొండ్ర అనిల్ కుమార్ జగిత్యాల జిల్లాలో హోంగార్డుగా చాలీ చాలని జీతంతో జీవితాన్ని నెట్టుకొస్తున్న తరుణంలో ఆయన భార్యకు కడుపులో కనతులు ఏర్పడి ఆపరేషన్ హైదరాబాదులో నిర్వహించారు. తను ఆపదలో ఉన్న విషయాన్ని తన తోటి స్నేహితులు 2001 బ్యాచ్ కు చెందిన పదవ తరగతి విద్యార్థులు సంఘటితమై 20వేల రూపాయలు జమ చేసి ఆపదలో ఉన్న హోంగార్డు అనిల్ కు మంగళవారం అందించారు. ఈ సందర్భంగా తనను ఆర్థికంగా ఆదుకున్న తన పదవ తరగతి బ్యాచ్ మేట్స్ కు. కృతజ్ఞతలు తెలిపారు.

### సీఎం కప్-2025లో

# కరీంనగర్‌కు తృతీయ స్థానం



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మార్చి 25 :** సీఎం కప్-2025 పోటీల్లో కరీంనగర్ జిల్లా రాష్ట్రంలో మూడవ స్థానాన్ని కైవసం చేసుకుంది. సుమారు 44 విభాగాల్లో 55 మెడల్స్ సాధించిన కరీంనగర్ విద్యార్థులను జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అభినందించారు. సీఎం కప్ లో భాగంగా గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో పలు క్రీడా పోటీలను సమర్థవంతంగా నిర్వహించి రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ చాటినందుకు 79.4 పాయింట్లతో కరీంనగర్ జిల్లా మూడో స్థానాన్ని సొంతం చేసుకుంది. హైదరాబాదులో మంగళవారం నిర్వహించిన సీఎం కప్ విజేతల ఎంపిక కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి చేతుల మీదుగా జిల్లా క్రీడాకారులు కప్ అందుకున్నారు. విజేతలుగా నిలిచిన క్రీడాకారులు, కోచ్ లు బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాను కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భవిష్యత్తులో జాతీయస్థాయిలో రాణించేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. విద్యార్థులను తీర్చిదిద్దిన కోచ్ లను, కరీంనగర్ ప్రాంతీయ క్రీడా పాఠశాల సిబ్బందిని, జిల్లా క్రీడా అభివృద్ధి అధికారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్, ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నందెల్లి మహిపాల్, జనార్దన్ రెడ్డి, సభ్యులు రమేష్ రెడ్డి, యోగ అసోసియేషన్ ప్రెసిడెంట్ సిధారెడ్డి, కోచ్ లు పవన్, శ్రీకాంత్, సంపత్, విక్రం, సాయి, ఇందిరా, కిష్టయ్య రామకృష్ణ, వికాస్, శ్యాం పాల్గొన్నారు.